# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 12 ఆగస్టు, 2022.

**ఇంపాక్ట్ ఫీజు పేరుతో అదనపు భారం మోపే ఆదేశాలను రద్దు చేయాలి**

**: సిపిఐ(ఎం)**

రాష్ట్రం లోని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల పరిధిలో ఉన్న నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో 60 అడుగులు పైన ఉన్న రోడ్లలో నూతనంగా నిర్మించే భవనాల అనుమతికి అదనంగా ఇంపాక్ట్ ఫీజు పేరుతో భారం వేసే ప్రభుత్వ ఆదేశాలను ఉపసంహరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్రప్రదేశ్ కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఇప్పటికే భవన నిర్మాణ రంగం సంక్షోభంలో ఉన్నది. మరోవైపు భవన నిర్మాణానికి అనుమతుల కొరకు లైసెన్స్ ఫీజులు, డెవలప్మెంట్ చార్జీలు, మంచినీరు, డ్రైనేజీ కనెక్షన్లకు అడ్వాన్సులు ఇలా పలు రకాల ఫీజులు వసూలు చేస్తున్నారు. మళ్ళీ ఇప్పుడు అదనంగా భూమి విలువ ఆధారంగా ఇంపాక్ట్ ఫీజు వసూలు చేయాలని ఇచ్చిన ఆదేశాలతో మరింత భారం పడుతుంది.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులివ్వకుండా పట్టణ సంస్కరణల పేరుతో రకరకాల పన్నులు, ఫీజులు వసూలు చేయాలని ఆదేశిస్తున్నది. ఆ ఆదేశాలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆస్తి విలువ ఆధారిత ఇంటిపన్ను విధానాన్ని ప్రవేశపెట్టింది. చెత్త పన్ను వసూళ్లకు పూనుకున్నది. ఇప్పుడు తాజాగా ఇంపాక్ట్ ఫీజు పేరుతో మరో భారం మోపటం శోచనీయం.

భవన నిర్మాణ రంగంపై అదనపు భారం మోపే ఇంపాక్ట్ ఫీజు ఆదేశాలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి